keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
బుధవారం 05, ఏప్రిల్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### దుమ్ముగూడెం తహసీల్దార్‌పై

# సస్పెన్షన్ వేటు

- భూమి బదలాయింపులో అనేక అవకతవకలకు పాల్పడినట్టు వెల్లడి

2వ పేజీలో..

### అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి

# బాబు జగ్జీవన్ రామ్



- జగ్జీవన్ రామ్ కు 'నామ' నివాళి
- జగ్జీవన్ రామ్ అసమాన ప్రతిభావంతులు
- దేశ రాజకీయాల్లో కీలక భూమిక
- జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి
- యువతకు ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపు

3 లో



### ఎవరెన్ని కుయుక్తులు పన్నినా బీఆర్ఎస్‌ను

# అడ్డుకోలేరు

- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

3వ పేజీలో..

### ఢిల్లీలో కార్మిక, కర్షక సంఘర్ష్ ర్యాలీకి భారీగా తరలిన ఖమ్మం జిల్లా

# రైతులు, కార్మికులు



2వ పేజీలో..



### సుడా పార్క్‌లో అధికారులతో కలిసి పర్యటించిన

# సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్

2వ పేజీలో..

# సుడా పార్క్‌లో అధికారులతో కలిసి పర్యటించిన ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్రంలో ఆదర్శంగా అభివృద్ధి సాధిస్తున్న ఖమ్మం రఘునాథపాలెం మండలంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారి కృషితో మరో మణిహారం రాష్ట్రంలోనే తొలి బృహత్తర పల్లె ప్రకృతి వనం (ఖమ్మం సుడా పార్క్) సొంతమని సుడా చైర్మన్ విజయ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ కేబీఆర్ పార్క్ తరహాలో ఖమ్మం వెలుగుమట్ల పార్క్ ప్రసిద్ధి అయితే తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధిలో భాగంగా బృహత్తర పల్లె ప్రకృతి వనరులను తీసుకొచ్చింది ఈ నేపథ్యంలో రఘునాథపాలెం లో 14 ఎకరాల్లో సుడా పార్క్ పేరుతో బృహత్ పల్లె ప్రకృతి వనం రూ 2 కోట్లతో దీన్ని అభివృద్ధి చెయ్యడం జరిగింది అన్నారు. జూన్ 11న,2022 న మంత్రులు కేటీఆర్,పువ్వాడ అజయ్ కుమార్ గార్ల చేతుల మీదగా సుడా పార్క్ ప్రారంభించారు. ఖమ్మం నగరానికి అత్యంత చెరువలో ఖమ్మం - ఇల్లందు ప్రధాన రహదారి పక్కనే ఈ పార్కు ఉండటంతో అత్యంత ప్రాధాన్యత్ ంతరించుకుంది. 6 ఎకరాల్లో



ట్యాంక్ బండ్, 8 ఎకరాల్లో ప్లాంటేషన్, పర్యావరణాన్ని కాపాడేందుకు 23 వేల మొక్కలు సుగంధాన్ని వేదజల్లే అనేక రకాల పూల మొక్కలు ఏర్పాటు చేశారు. వివిధ ఆకృతుల్లో చెట్లు,పిల్లలు ఆడుకునేందుకు చిల్డ్రన్ పార్క్, పెద్దల ఫిట్నెస్ కోసం వాకింగ్ ట్రాక్ ఓపెన్ జిమ్ వంటి ఈ అందాల చూడతరమా అనిపించే బ్యూటిఫికేషన్ ప్లాంటేషన్, వాటర్ ఫౌంటెన్లు ఇలా ఎన్నో ప్రజలకు ఆనందాన్ని కలిగించే అంశాలు ఈ పార్క్ సొంతం



చేసుకుంది. డ్రిప్ సిస్టం ద్వారా ప్రతి రోజు చెట్లకు నీరు అందించాలని, వేసవి వచ్చినందున ఒక్క చెట్టు కూడా ఎండిపోకుండా తాగు చర్యలు తీసుకోవాలనీ సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు .సి.ఓ అప్పారావు,రఘునాథపాలెం మండల ఎం.పీ.డీ.వో రామ కృష్ణ, రఘునాథపాలెం మండల నాయకులు గుడిపూడి రామారావు,పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లోకార్మిక కర్షక సంఘర్ష్ ర్యాలీ ఖమ్మం జిల్లా నుంచి వందలాదిగా తరలిన రైతులు, కార్మికులు

**ఖమ్మం, కెరటం న్యూస్**

వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధర స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం నిర్ణయం చేసి చట్టబద్ధత కల్పించాలని దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ అమలు చేయాలని విద్యుత్ సవరణ బిల్లు పార్లమెంట్ నుంచి ఉపసంహరించుకోవడం ఉపాధి హామీ పథకం కు కేంద్ర బడ్జెట్ లో నిధులు కోత, ఆహార భద్రత పథకాలకు అవసరమైన నిధులు కేటాయింపు, కార్మిక హక్కుల హక్కుల పరిరక్షణ కోసం లేబర్ కోడ్ లు రద్దు డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీ లో జరిగే కార్మిక కర్షక సంఘర్ష్ మహా ప్రదర్శన కు ఖమ్మం జిల్లా నుంచి వందలాది మంది మంగళవారం తరలి వెళ్లారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి. పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న



కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక మహా ప్రదర్శన జరుగుతుంది అని వ్యవసాయ రంగం కార్పొరేట్ కంపెనీలు పరం కాకుండా అడ్డుకునేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతులు శ్రామిక ప్రజల గళం ఢిల్లీ లో వినిపించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ, సిఐటియు జిల్లా నాయకులు వై విక్రం, యర్రా శ్రీనివాసరావు, రాయల వెంకటేశ్వరరావు, ఎస్ కె మీరా, విఠల్, చెరకు మల్లి కుటుంబరావు, ఉమా, కందుల భాస్కరరావు, సంక్రాంతి నర్సయ్య పాల్గొన్నారు

# మద్యం మత్తులో వీరంగం

## పలువురిపై కేసు నమోదు

**కారేపల్లి, కెరటం న్యూస్**

వాహనాలు తనిఖీ చేస్తుండగా మద్యము మత్తులో పోలీస్ కానిస్టేబుల్ పై దుర్భాషలాడి దౌర్జన్యం చేసిన వ నలుగురి పై కేసు నమోదు చేసినట్లు కారెపల్లి ఎస్ ఐ పి రామారావు తెలిపారు. ఈ రోజు సాయంత్రం అంబెడ్కర్ సెంటర్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా గిద్దెవారిగూడెం కు ఈసం కిశోర్, కల్తీ వినోద్ వజ్జా అప్పారావు, పాయం వెంకటేశ్వర్లు అతిగా మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షకు సహకరించకుండా నడిరోడ్డుపై వీరంగం చేయడమే కాకుండ



ఆపేందుకు ప్రయత్నించినా విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబల్ సీతారాములు పై దౌర్జన్యం చెసినట్లు, పిర్యదు చెయ్యగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు .... కాగా వీరి కి మద్యము పరీక్షలు నిర్వహించగ అధిక మోతాదులో మద్యము సేవించినట్లు రిపోర్టు వచ్చింది.



# గోవిందపురం గ్రామాన్ని సందర్శించిన భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య

**కెరటం న్యూస్ ఏప్రిల్ 4 దుమ్ముగూడెం :**

మండల పరిధి గోవిందాపురం గ్రామంలో మంగళవారం పర్ణశాల ఎంపీటీసీ తెల్లం భీమరాజు నూతన గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు పద్యం వీరయ్యని ఆహ్వానించగా ఆయన మంగళవారం తెల్లం భీమరాజు స్వగ్రామమైన గోవిందపురం గ్రామాన్ని సందర్శించి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా తెల్లం భీమరాజు కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన ఆయన కుటుంబ సభ్యులతో కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రజలతో కొద్దిసేపు ఆయన ముచ్చటించారు ఆయన వెంట తెల్ల నరేష్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

# 20.10 లక్షలు బోటు షికారు వేలంపాట ఖరారు

**కెరటం న్యూస్ ఏప్రిల్ 4 దుమ్ముగూడెం:**

పర్ణశాల గోదావరి లో బోటు షికారు నడిపేందుకు 2023 - 2024 సంవత్సరానికి లైసెన్సు హక్కులు కల్పించేందుకు పారశాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బోట్ షికార్ బహిరంగ వేలం పాట 20.10లక్షలకు ఖరార్ అయింది ఈ బహిరంగ వేలంపాటని పారశాల గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించాగా వేలంపాటలో 20 లక్షల పదివేల రూపాయలతో గోవిందపురం గ్రామానికి చెందిన సవలం భద్రయ్య హెచ్చు పాట పాడి దక్కించుకున్నాడు ఈ పాటలో మొత్తం నలుగురు పాటదారులు పాల్గొనగా అత్యధిక ధర పలికి భద్రయ్య గోదావరిలో బోటు షికారు చేయుటకు లైసెన్సును పొందాడు. గత వారం నిర్వహించిన వాహన పార్కింగ్ 26 లక్షలు ఆదాయం రాగా బోటు బోట్ షికార్ వేలంపాట ద్వారా 20 లక్షలు రూపాయల ఆదాయం వచ్చింది మొత్తంగా 46 లక్షల రూపాయల ఆదాయం పర్ణశాల గ్రామపంచాయతీ చేకూరింది ఈ బహిరంగ వేలంపాటలో మండల పంచాయతీ అధికారి ముత్యాలరావు ఉపసర్పంచ్ వాగే ఖాదర్ బాబు గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి వార్డు సభ్యులు వెంకటరమణ పీసా కార్యదర్శి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# దుమ్ముగూడెం తహసీల్దార్ చంద్రశేఖర్‌పై సస్పెన్షన్ వేటు వేసిన కలెక్టర్ అనుదీప్

**కెరటం న్యూస్ ఏప్రిల్ 4 దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలంలో భూమి బదలాయింపు లో అనేక అవకతవకలకు పాల్పడి ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ గిరిజనేతరులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసిన విషయంపై దుమ్ముగూడెం తహశీల్దార్ కె.చంద్ర శేఖర్ రావును జిల్లా కలెక్టర్ అనుదీప్ సస్పెండ్ చేశారు ఈ మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి దుమ్ముగూడెం మండలంలో రామచంద్రాపురం మంగవై పాడవ దుమ్ముగూడెం ఎం కాశీనగరం చిన్న నల్లబల్లి కేశవపట్నం గ్రామాలకు చెందిన భూముల వ్యవహారంలో 18 మంది గిరిజనేతరులకు పట్టాలు జారీ చేయడంతో ఈ వ్యవహారంపై తహసీల్దార్ పై ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఫిర్యాదులు చేశారు ఏజన్సీ లో అమలులో ఉన్న చట్టాలను కాలరాసి తన ఇష్టానుసారంగా గిరిజనేతరులకు పట్టాలు జారీ చేసినందున ఈ చర్యలు చేపట్టినట్టు తెలిసింది ఎజన్సీ చట్టాలను ఉల్లంఘించి గిరిజనేతరులకు పట్టాలు జారీ చేసి, తిరిగి ధరణిలో అర్హులైన వారికి పట్టాలు జారీ చేయుటకు పునరుద్ధరణ చేయాలని సిఫారసు చేయడం జరిగిందని చెప్పారు పట్టాదారు పాసు పుస్తకాలు జారీ లో జరిగిన అవకతవకలపై తహశీల్దార్ కె చంద్ర శేఖర్ రావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవచ్చునని ప్రాథమికంగా నిర్ధారణ చేశారు సర్వీస్ రూల్స్ 8 లోని ఉప నిబంధన (1)(ఏ) ద్వారా అధికారాలను అమలు చేయడంలో టి.ఎస్.సి.ఎస్ (.సి సి %డ%ఏ ) రూల్స్ 1991 ఉత్తర్వులు ప్రకారం దుమ్ముగూడెం తహసిల్దార్ని సస్పెండ్ సేసి విధులను%శీ%డి తప్పించారు సస్పెండ్ చేసిన దుమ్ముగూడెం తహశీల్దార్ని భద్రాచలం ఆర్డిఓ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని, సస్పెన్ అమలులో ఉన్న కాలంలో అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్లుటకు అనుమతి లేదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు

# అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**జగ్జీవన్ రామ్ కు 'నామ' నివాళి**
**జగ్జీవన్ రామ్ అసమాన ప్రతిభావంతులు**
**దేశ రాజకీయాల్లో కీలక భూమిక**
**జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి**
**యువతకు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు పిలుపు**



కెరటం న్యూస్
**న్యూఢిల్లీ / హైదరాబాద్ / ఖమ్మం, ఏప్రిల్ 4 :** పీడిత, తాడిత ,అట్టడుగు వర్గాల శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళు లర్పించారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎంపీ నామ ఈ మేరకు మంగళవారం ఇక్కడ ఓ ప్రకటన విడుదల చేశారు. అసమాన ప్రతిభ కలిగిన అతికొద్ది మందిలో ఆయన ముఖ్యులని అన్నారు. ఆయన కుమార్తె మీరా కుమార్ గతంలో లోక్ సభ స్పీకర్ గా పని చేసిన విషయాన్ని నామ గుర్తు చేశారు. బాబు జగ్జీవన్ రామ్ అంచెలంచెలుగా ఎదిగి దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించారని అన్నారు. పార్లమెంట్ లో తన వాగ్దాటితో మన్ననలు పొందారన్నారు. ఏ పదవి చేపట్టినా ఆ పదవికే వన్నె తెచ్చిన అసమాన ప్రతిభావంతుడని కొనియాడారు. దళితులకు రాజ్యాంగ పరంగా దక్కాల్సిన హక్కులను పోరాడి సాధించారని పేర్కొన్నారు. భారత ఉప ప్రధాని పదవి అధిష్టించి, దేశ ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచారని నామ కొనియాడారు. 50 ఏళ్లపాటు నిరంతరాయంగా ఎంపీ గా ప్రపంచ రికార్డు సాధించారన్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఎంతో ఉత్సాహంతో ఉద్యమాల్లో పాల్గొన్నారని అన్నారు. దేశంలో హరిత విప్లవాన్ని విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. దళిత హక్కుల కోసమే కాదని, మానవతా కార్యక్రమాల్లోనూ ఎంతో చురుకుగా పాల్గొనేవారని నామ గుర్తు చేసుకున్నారు. గాంధీ తో ఏకాభిప్రాయం కలిగే ఉండేవారని, సత్యాగ్రహం, శాసనోల్లంఘనోద్యమం, క్విట్ ఇండియా వంటి కీలక ఉద్యమాల్లో జగ్జీవన్ రాం ,గాంధీ వెంట నడిచారని పేర్కొన్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని నామ నాగేశ్వరరావు యువతకు పిలుపునిచ్చారు.

# డిఫెన్స్‌లో ప్రైవేట్ కంపెనీలకు లైసెన్స్‌లు ఇచ్చారా?

**బుందేల్ ఖండ్ లో కొత్తగా డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదించారా?**
**కేంద్రాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించిన ఎంపీ నామ నాగేశ్వరరావు**



**కెరటం న్యూస్, న్యూఢిల్లీ, ఏప్రిల్ 04 :** భారత ప్రభుత్వం రక్షణ వస్తువుల తయారీకి సంబంధించి ప్రైవేట్ కంపెనీలు/ ఎంఎస్ఎంఈలకు ఏమైనా లైసెన్స్ లు జారీ చేసిందా ? అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు లిఖితపూర్వకంగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రైవేట్ కంపెనీలకు ఏమైనా ప్రోత్సహాకాలను అందజేస్తున్నట్లయితే వాటికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలియజేయాలని కోరారు. అదే విధంగా బుందేల్ ఖండ్ లో 3వ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ను ఏర్పాటు చేయాలని కేంద్రంప్రతిపాదించిందా? అని నామ కేంద్రాన్ని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను కూడా వెల్లడించాలని కోరారు. ఈ విషయమై కేంద్ర రక్షణ శాఖా మంత్రి అజయ్ భట్ సమాధానం ఇస్తూ మే, 2021 నుంచి కేంద్రం, ప్రైవేట్ భాగస్వామ్యంలో వంద శాతం రక్షణ వస్తువులు తయారీని ప్రోత్సహించడం జరుగుతుందని వెల్లడించారు. డిఫెన్స్ సెక్టార్ ను ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు రక్షణ రంగంలో పని చేస్తున్న 369 కంపెనీలకు మొత్తం 606 ఇండస్ట్రియల్ లైసెన్స్ లు మంజూరు చేసినట్లు కేంద్రం వెల్లడించిందని నామ పేర్కొన్నారు. దేశంలో రక్షణ పరిశ్రమకు సంబంధించి స్వదేశీ డిజైన్, అభివృద్ధి, రక్షణ పరికరాల తయారీని ప్రోత్సహించేందుకు సంస్కరణలు తీసుకువచ్చామని కేంద్రం తెలిపింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు సంబంధించి 74 శాతం ఎఫ్ డి ఐని అనుమతించేలా సరళీకరణ చేశామని కేంద్రమంత్రి వెల్లడించారు. స్టార్టప్ల, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజేషన్లతో కూడిన ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్ పథకాన్ని ప్రారంభించినట్లు కేంద్రం వెల్లడించింది. రక్షణ తయారీకి పెట్టుబడులు ఆకర్షించడం జరుగుతుందన్నారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడులో ఒక్కొక్కటి చొప్పున రెండు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్లను ఏర్పాటు చేయడం జరిగిందని, కొత్తగా బుందేల్ ఖండ్ ప్రాంతంలో 3వ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసే ప్రతిపాదనేది లేదని కేంద్రం వద్ద లేదని కేంద్రం వెల్లడించింది.

# రైతులకు ఎకరాకు రూ 30 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి

**కెరటం న్యూస్ ఏప్రిల్ 4 దుమ్ముగూడెం :**

సీతమ్మ సాగర్ ప్రాజెక్టు 2.వ భూసేకరణ పై రైతులతో మాట్లాడి మెప్పించడం కోసం మండల తహశీల్దార్ అధికారుల బృందం మంగళవారం సీతానగరం రాగా అధికారులకు రైతులు నుంచి గట్టి నిరాశన ఎదురైంది. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితుల అధ్యక్షులు కొమరం దామోదర రావు ఆధ్వర్యంలో భూమి అవసరం అనుకుంటే, నష్టపరిహారం ఎకరాకు 30లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు అసలు భూసర్వే జి.వి.ఆర్ కంపెనీ ఎందుకు చేస్తున్నారని. అసలు ప్రభుత్వం ప్రజల వద్ద ప్రాజెక్ట్ విషయంపై సరైన స్పష్టత ఎందుకు ఇవ్వటం లేదో చెప్పగలరా! అని ప్రశ్నించారు ఈ సందర్భంగా రైతుల డిమాండ్లతో కూడిన వినతి



పత్రాన్ని తాసిల్దార్ చంద్రశేఖర్ కి అందజేశారు . ఈకార్యక్రమంలో తుష్టికామరాజు పొడియం సురేష్, పొడియం వెంకటరమణ,వాగెఖాదర్ బాబు, గోపమ్మ, సమ్మక్క, వాగే చలపతి, ముత్యామ్మ, ఆర్ ఐ ఆదినారాయణ, సర్వేయర్ నర్సయ్య, వి.ఆర్.ఏ.లక్ష్మీ పాల్గొన్నారు.



# ఎవరెన్ని కుయుక్తులు పన్నినా బి ఆర్ ఎస్ పార్టీ గెలుపును అడ్డుకోలేరు : ప్రభుత్వ విప్ రేగా.కాంతారావు

**కెరటం న్యూస్ ఏప్రిల్ 4 దుమ్ముగూడెం :**

ఎవరెన్ని కుయుక్తులు పన్నిన బి ఎస్ ఆర్ పార్టీ గెలుపును అడ్డుకోలేరని ప్రభుత్వ విప్పు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు గోవిందాపురం గ్రామంలో పర్ణశాల ఎంపీటీసీ తెల్లం భీమరాజు నూతన గృహప్రవేశం కార్యక్రమానికి హాజరైన ఆయన హాజరయ్యారు ఈ కార్యక్రమం సందర్భంగా దుమ్ముగూడెం మండలం విచ్చేసిన ఆయన మండల కేంద్రం లక్ష్మీనగరంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు మండలంలో ప్రతీ కార్యకర్త పార్టీ అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ప్రతి కార్యకర్త కు అండగా ఉంటామని అన్నారు ముఖ్యమంత్రి కె సి ఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేయాలని అన్నారు మండలంలో త్వరలో జరగబోయే ఆత్మీయ సమ్మేళనం ను విజయవంతం చేయాలని అన్నారు ఈ సందర్భంగా పలు సమస్యలు ఆయానదృష్టికి తీసుకు రాగా ఆయా ప్రభుత్వ శాఖల అధికారులతో చారవాని ద్వారా మాట్లాడి సమస్యను పరిస్కారం చేశారు సర్పంచులు మట్టా వెంకటేశ్వరవు.సోడే జ్యోతి బుక్యా చందు కాటేబోయిన వెంకటేశ్వర్లు సోడే కొండయ్య. తెల్లం రామకృష్ణ లు తమ పంచాయతీలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభ సభలో ఇచ్చిన పదిలక్షల నీదులు వెంటనే ఇప్పించాలని ఆయానదృష్టికి తీసుకురాగా పరిస్కారం చేస్తానని వీటితో పాటుగా అభివృద్ధి పనులకు కూడా సి డి పి నిధులు మంత్రిగారి ద్వారా వొచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో ఎంపిపి.రేసు లక్ష్మీ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్సులు అన్నె సత్యనారాయణ మూర్తి కణితి రాముడు పార్టీ అధికారప్రతినిది ఎండి జానిపాషా తుణికి కామేష్ ఎంపీటీసీ తునికి సీత.ఉపసర్పంచులు మడకం భూపతి కొంద్రు నర్సింహారావు జేటి రామకృష్ణ ,దనిన అప్పారావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యర్థులు ఎదురుపడిన వేళ ఆప్యాయంగా పలకరింపులు**



భద్రాచలంలో ప్రముఖ వైద్యుడు మాజీ టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వెంకట్రావు ప్రభుత్వ చీఫ్ విప్పు పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే రేగా కాంతారావు గత కొద్ది నెలల క్రితం వరకు అధికారి పార్టీలో ఉంటూ కలిసిమెలిసి ఉండేవారు మారుతున్న రాజకీయ పరిస్థితుల రీత్యా డాక్టర్ తెల్లం వెంకట్రావు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వర్గం ముద్రపడి ప్రస్తుతం ఏ పార్టీలో చేరాకపోయినా పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వెంట ఉన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రేగ కాంతారావు ల మధ్య పచ్చి గడ్డి వేస్తేనే బొగ్గుమని మండే పరిస్థితి ఈ తరుణంలో డాక్టర్ వెంకట్రావు పొంగులేటి వెంట వెళ్ళగా వీరి మధ్య రాజకీయ అడ్డుగోడలు పెరిగాయి అనేక సందర్భాలలో అనేక వేదికల మీద ఒకరినొకరు విమర్శలు కూడా చేసుకున్న పరిస్థితి ఉంది ఇలాంటి రాజకీయ రగడ రగులుతున్న వేళ మంగళవారం పాఠశాల ఎంపీటీసీ తెల్లం భీమరాజు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి అటు రేగా కాంతారావు ఇటు తెల్లం వెంకట్రావు లు వేరువేరుగా హాజరయ్యారు కాగా ఈ సందర్భంగా ఒకరు ఒకరు ఎదురు పడగా వీరు ఎదురుపడితే ఏం జరుగుతుందోనని ఇప్పుడు ఒకరికి ఒకరు రాజకీయ ప్రత్యర్థులు కదా ఎలా స్పందిస్తారని ఆ గృహప్రవేశానికి వచ్చిన అనేకమంది ఈ ఇరువురు నాయకులు వెనక వచ్చిన కార్యకర్తలు ఆసక్తిగా ఉత్కంఠగా ఎదురు చూశారు కాగా ఈ సందర్భంగా రేగ కాంతారావు డాక్టర్ పెళ్ళాం వెంకట్రావు ఒకరిని ఒకరు ఎదురుపడిన సందర్భంగా ఆత్మీయంగా పలకరించుకున్నారు ఇటీవల డాక్టర్ వెంకటరావు గుండెపోటుకు గురై ఆపరేషన్ జరగగా రేగ కాంతారావు డాక్టర్ తెల్ల వెంకటరావుని ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకుని మర్యాదపూర్వకంగా ఒకరినొకరు మాట్లాడించుకున్నారు